క్లుప్తంగా

శనిత్రయోదశి పూజలు

రాజాం: పట్టణంలో కూరాకులు వీధిలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లోని శనీశ్వరస్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎం.హరగోపాలశర్మ, ఎం .మణిశర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నవగ్రహాలకు శాంతి పూజలు చేశారు. అనంతరం శివాలయంలో అభిసేకాలు చేశారు.

ఎమ్మెల్సీ పరామర్శ



లక్షున్నాయుడును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

రేగిడి: రేగిడి గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకుడు శాసుబిల్లి లక్షున్నాయుడు ఇటీవల అనారోగ్యం బారినపడి కోలుకోవడంతో ఎమ్మెల్యే పాలవలస విక్రాంత్ శనివారం ఆయన్ను పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ పాలవలస రామచంద్రినాయుడు, కింజరాపు సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అంతర విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపిక



డి.చందు

రాజాం సిటీ: ఈ నెల 13 నుంచి 18 వరకు కేరళ యూనివర్సిటీలో జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాల బాస్కెట్ బాల్ పోటీలకు జీఎంఆర్ ఐటీ విద్యార్థి డి.చందు ఎంపికైనట్లు పీడీ బీహెచ్ అరుణ్‌కుమార్ శనివారం తెలిపారు. ఇటీవల విజయనగరం ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో చందు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. విద్యార్థి ఎంపిక పట్ల జేఎన్‌టీయూ జీవీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎల్‌వీఆర్ఎస్‌వీ ప్రసాద్, ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, స్టూడెంట్స్ డీన్ డాక్టర్ వి.రాంబాబు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

అబుల్ కలాం సేవలు మరువలేనివి



అబుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముస్లిం పెద్దలు

బొబ్బిలి: భారత తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యావ్యాప్తికి చేసిన సేవలు అమోఘమని వక్తలు అన్నారు. పట్టణంలోని ముస్లిం వీధిలో శనివారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి స్థానిక ముస్లిం పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

అంగన్‌వాడీ భవనాల పరిశీలన

రేగిడి: అంగన్‌వాడీ నూతన భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని రాజాం ఐసీడీఎస్ సీడీపీఓ డాక్టర్ కనకదుర్గ కాంట్రాక్టర్లకు సూచించారు. మండలంలో వండానపేట, చాటాయివలస, ఉప్పర్నాయుడువలస తదితర గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనాలను శనివారం ఆమె పరిశీలించారు. నిధుల కొరత లేనందున పనుల్లో జాప్యం చేయకుండా సకాలంలో పూర్తిచేయాలన్నారు.

కాలుష్య రహితంగా పండగ చేసుకుందాం..

బొబ్బిలి: దీపావళి పండగను కాలుష్యరహితంగా దీపావళిని ఎలా జరుపుకోవాలో గ్రీన్‌బెల్ట్ సొసైటీ సభ్యులు శనివారం అవగాహన కల్పించారు. శబ్ద, వాయు కాలుష్యానికి కారణమైన క్రాకర్స్‌ను కాకుండా పర్యావరణ హితమైన గ్రీన్‌క్రాకర్స్‌ను మాత్రమే కాల్చాలని, ఇంటి ముంగిట దీపాలు వెలిగించి పండగను జరుపుకోవాలని సూచించారు. ఈ మేరకు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రీన్‌బెల్ట్ అధ్యక్షుడు ఎస్వీ రమణమూర్తి, తదతరులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్

తెర్లాం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఎటువంటి వ్యాధులు సోకకకుండా ఉండేందుకు వ్యాధి నిరోధక టీకాలు దోహదపడతాయని తెర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి రెడ్డి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రం–5లో శనివారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. గర్భిణులు ప్రతీ నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనల మేరకు టీకాలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ వై.శ్రీదేవి, హెచ్‌వీ, ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.

జైత్రయాత్రగా.. సామాజిక యాత్ర



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

- 16న రాజాంలో సామాజిక సాధికార బస్సుయాత్ర
- రాజాంలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమయ్యేలా యాత్ర విజయవంతం కావాలి
- పార్టీ క్యాడర్‌తో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన, తదితరులు



సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

రాజాం: ఈ నెల 16న రాజాంలో వైఎస్సార్‌సీపీ చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. రాజాం పట్టణంలో సూర్య దుర్గా కళ్యాణ మండపంలో రాజాం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శ్రేణులతో శనివారం బస్సు యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు రాజాంలో నిర్వహించిన అన్ని కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని, ఈ నెల 16న జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కూడా విజయవంతం కావాలని కోరారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వివిధ సామాజిక వర్గాలకు చెందిన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రతో వైఎస్సార్‌సీపీ రాజాం ఎమ్మెల్యే గెలుపు ఖాయమనే విషయం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి తెలియాని అన్నారు.

రుణం తీర్చుకునే సమయం..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందారని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ ఈ సామాజిక బస్సు యాత్రలో పాల్గొని ఈ ప్రభుత్వానికి తమ మద్దతు తెలపాలని కోరారు. సంక్షేమ పాలన అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుని ఆయన రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

అన్ని వర్గాలనుంచి స్పందన

ఇప్పటికే సామాజిక సాధికార బస్సు యాత్ర పూర్తయిన చోట్ల ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, రాజాంలో ఈ నెల 16న జరిగే బస్సు యాత్ర సమాచారాన్ని గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కోరారు. వైఎస్సార్‌సీపీ, సీఎం జగన్‌పై ఉన్న అభిమానంతో ప్రజలే స్వచ్ఛందంగా తరలివచ్చి యాత్రను జయప్రదం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ యాత్రతో రాజాంలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, డాక్టర్ తలే రాజేష్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కనకల రఘురామరాజు, ఎంపీపీలు ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, దార అప్పలనరసమ్మ, రాజాం పట్టణం, రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల పార్టీ కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, కరణం సుదర్శనరావు, గురుగుబెల్లి స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు సత్యనారాయణ, కామోదులు శ్రీనివాసరావు, రాగోలు రమేష్‌నాయుడు, పాలవలస రామచంద్రినాయుడు, మరిశర్ల విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు యాలాల వెంకటేష్, నక్క వర్షిణి, టంకాల అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విప్లవంలా..

రాష్ట్రంలో సామాజిక సాధికార బస్సుయాత్ర ఒక విప్లవంలా కొనసాగుతుందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. జిల్లాలో ఇప్పటికే రెండు నియోజకవర్గాల్లో ఈ యాత్ర విజయవంతంగా జరిగిందని, రాజాంలో అంతకుమించి విజయవంతం కావాలన్నారు. ఈ ప్రాంతాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలు ఉన్నత పదవుల్లో ఉండగా, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ సంక్షేమాన్ని పొందారని వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి బస్సు యాత్రపై ప్రజలకు అవగాహన కల్పించి, యాత్రలో పాల్గొనేలా చూడాలని కోరారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పిలుపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, తదితరులు

బొబ్బిలి: పట్టణంలోని శ్రీకళాభారతి ఆడిటోరియం వద్ద ఈనెల 22న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అత్యధిక మంది బీసీలున్న బొబ్బిలి నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మంత్రులు బొత్స సత్యనారాయణ, ఉప ముఖ్యమంత్రులు పి.రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్‌నాథ్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, జేసీఎస్ పట్టణ, మండల ఇన్‌చార్జిలు రేజేటి ఈశ్వరరావు(విసు), తమ్మిరెడ్డి దామోదరరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి

రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లోని పలు గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలన్నా.. పిల్లలకు విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్నా.. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నా మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అయితేనే సాధ్యమని వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



తెర్లాం: తెర్లాం సచివాలయం-2 పరిధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తున్న బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సత్యంనాయుడు, తదితరులు



రామభద్రపురం: రామభద్రపురం సచివాలయం-2 పరిధిలో చొక్కాపువీధిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు



మెంటాడ: పిట్టాడ గ్రామంలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలో తెలియజేసే కరపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, పార్టీ నాయకులు



బాడంగి: పిన్నవలసలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు



రాజాం: లచ్చయ్యపేటలో ఆంధ్రాకు మళ్లీ జగనే సీఎంగా ఎందుకు కావాలో వివరిస్తూ బుక్‌లెట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు

చెత్త సేకరణ బుట్టల పంపిణీ

తెర్లాం: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ కొరగంజి సాయిరాం కోరారు. అరసబలగ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తాజ్‌బేగం ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులకు చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేశారు. ప్రజలు తమ ఇంట్లోని చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయొద్దని, చెత్త బుట్టల్లో వేసి చెత్తసేకరణ కోసం వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందించాలని సూచించారు.

తాగునీటి బోర్లకు మరమ్మతులు

రేగిడి: మండలంలో లక్ష్మీపురం, ఆడవరం, అక్కన్నఅగ్రహారం, వన్నలి తదితర గ్రామాల్లో పాడైన తాగునీటి బోర్లను శనివారం ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది బాగుచేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీచరణ్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు బోరు మరమ్మతు పనులు పర్యవేక్షించారు. బోర్లను జాగ్రత్తగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.

మందుగుండు సామగ్రి పట్టివేత

సంతకవిటి: మండలంలోని మండాకురిటి గ్రామానికి చెందిన ఎస్.మన్మథరావు అనే వ్యక్తి నుంచి రూ.12,814 విలువైన మందుగుండు సామగ్రిని శనివారం పట్టుకుని, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బి.లోకేశ్వరరావు తెలిపారు. లైసెన్స్ లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి అమ్మినా, పెద్దమొత్తంలో తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు నరకాసుర దహనం

బొబ్బిలి: పట్టణంలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో దీపావళి పండగను పురస్కరించుకుని భారీ నరకాసుర కటౌట్‌ను సిద్ధం చేశారు. ఆదివారం సాయంత్రం నరకాసురున్ని దహనం చేసి దీపావళి పండగను పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు.

సారాకు దూరంగా ఉండాలి

సంతకవిటి: సారా తాగడం వలన చాలా అనర్థాలు సంభవిస్తాయని, సారా తాగే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడమే కాకుండా కుటుంబాన్ని కూడా వీధిన పడేస్తారని రాజాం ఎస్ఈబీ సీఐ బి.శ్రీధర్, ఎస్ఐలు ఎస్.పిచ్చేశ్వరరావు, ఎం.శ్రీనివాసరెడ్డిలు సూచించారు. మండలంలో మామిడిపల్లి, కాకరాపల్లి గ్రామాల్లో శనివారం పరివర్తన కార్యక్రమాలు నిర్వహించారు. మత్తు పదార్థాలకు బానిసవ్వడం వల్ల వచ్చే ఇబ్బందులను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

నిబంధనలు పాటించాలి

రాజాం సిటీ: దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాల వద్ద నిబంధనలు పాటించాలని రాజాం టౌన్ సీఐ కె.రవికుమార్ అన్నారు. స్థానిక చీపురుపల్లి రోడ్డులో మందుగుండు సామగ్రి విక్రయ దుకాణాలను శనివారం ఆయన పరిశీలిచారు. దుకాణాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టిన ముందు జాగ్రత్త చర్యలను పరిశీలించి వ్యాపారులకు పలు సూచనలు చేశారు. దుకాణాల వద్ద ఫైర్, పోలీసు స్టేషన్ టోల్‌ఫ్రీ నంబర్లతో బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు.

అంబేడ్కర్ చూపిన మార్గంలో పయనిద్దాం..



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

రేగిడి: సనాతన ధర్మం పేరుతో జరిగే మతన్మోదాన్ని ఖండించి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చూపిన మార్గంలో పయనిద్దామని సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లేపల్లి రామ్‌గోపాల్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బోనెల అప్పారావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కృష్ణయ్య అన్నారు. మండలంలో సంకిలి గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 19న ఎచ్చెర్లలో నిర్వహించే అంబేడ్కర్ జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంకిలి అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈ జాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు నల్లబారికి గురుమూర్తి, సంకిలి సర్పంచ్ బుడుమూరు పట్టాభి, అంబేడ్కర్ జాతర కన్వీనర్ టొంపల రమణ, తదితరులు పాల్గొన్నారు.

• జర్నలిస్టుల హర్షం



ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడును సత్కరిస్తున్న జర్నలిస్టులు

బొబ్బిలి: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడును శనివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించడం హర్షనీయమన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలను సడలించి జర్నలిస్టులందరికీ మూడు సెంట్లు చొప్పున స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, శంబంగి వేణుగోపాలనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జిలు రేజేటి ఈశ్వరరావు(విసు), తమ్మిరెడ్డి దామోదరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగులవలస వ్యాస్‌బాబు, బొబ్బిలి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కందుల శ్రీనివాసరావు, చుక్క జగన్, రుంకాన రమేష్, ఆదినారాయణ, మహ్మద్ రఫీ, ఆచారి ఆదినారాయణ, కిరణ్ కుమార్, రఘునాథరావు,వెంకీ, ఆర్‌కే నాయుడు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు న్యాయవాదుల సత్కారం



ఎమ్మెల్యే శంబంగిని సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు

బొబ్బిలి: పట్టణంలో పాత కోర్టు భవనాన్ని తొలగించి దాని స్థానంలో కొత్తగా కోర్టు కాంప్లెక్స్ పరిపాలనా భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం రూ.31.20 కోట్లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడును న్యాయవాదులు శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంట శర్మ, తమ్మిరెడ్డి దామోదరరావు, అడిషనల్ పీపీ మజ్జి జగన్నాథం, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరిని విజయవంతం చేయాలి



బొబ్బిలి: ప్రజారక్షణ భేరిలో సీపీఎం నాయకులు



రేగిడి: ఉంగరాడమెట్ట వద్ద ప్రచారం చేస్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమణమూర్తి

రేగిడి: ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసిన బీజేపీని గద్దె దించాలని, అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈనెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్.రామ్మూర్తినాయుడు, సీపీఎం నాయకులు వి.రమణమూర్తి పిలుపునిచ్చారు. మండలంలో ఉంగరాడమెట్ట, బూరాడ, చిన్నశిర్లాం తదితర గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఆటోతో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శంకరరావు, అప్పలరాము, సత్యారావు, శ్రీనివాసరావు, కృష్ణారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 15న విజయవాడలో నిర్వహించనున్న ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొట్నూరు శంకరరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని బజారు కూడలిలో శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రజారక్షణ భేరిలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్.గోపాలం, ఎ.సురేష్, బి.శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



మహిళకు సంక్షేమ లబ్ధిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బొబ్బిలి: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని గొంగాడవలస పంచాయతీ అన్నంనాయుడువలసలో శనివారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన లబ్ధిని తెలియజేసే బుక్‌లెట్లు అందించారు. అందులో పేర్కొన్న పథకాలు సక్రమంగా అందాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగితెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నవరత్న పథకాల అమలుతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతీ గడపకు సంక్షేమ సంతోషాలను చేరవేశారన్నారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఇలా అన్ని వర్గాలకు మేలు చేసేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ఎన్నికల మేనిఫెస్టోను 98 శాతంపైగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాధరణను చూసి ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా ఓర్వలేక ప్రభుత్వంపై బురద జల్లేందుకు కుటిలయత్నాలు చేస్తున్నాయన్నారు. కానీ, ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని తమ మనసులో పెట్టుకున్నారని, వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆయన్ను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి తమ్మిరెడ్డి దామోదరరావు, మరడాన అప్పలస్వామి, మరడాన దాలినాయుడు, గొంగాడవలస సర్పంచ్ గొంగాడ రామ్మూర్తి, కన్వీనర్ లక్ష్మి, చింతాడ సర్పంచ్ బంకురు తిరుపతిరావు, కర్రి సూర్యనారాయణ, న్యాయవాది రుంకాన ప్రసాదరావు, మండల పరిషత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.